ఈసారీ గెలుపు మనదే..

◆ వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి

కొత్తకోట, నవంబర్ 5 : తెలంగాణలో మూడోసారి కేసీఆర్ సీఎం కావడం ఖాయమని వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి అన్నారు. ఆదివారం కొత్తకోట పట్టణం మీదుగా వనపర్తికి వెళ్తుండగా ఎమ్మెల్యే ఆల వెంకటేశ్వర్‌రెడ్డితో కలిసి కార్యకర్తలకు అభివాదం చేస్తూ తప్పకుండా ఉమ్మడి జిల్లాల్లో బీఆర్ఎస్ అభ్యర్థులు గెలుపొందుతారన్నారు. అందరూ కారు గుర్తుకు ఓటు వేసేలా కార్యకర్తలు ప్రచారం చేయాలన్నారు. కార్యక్రమంలో జెడ్పీవైస్ చైర్మన్ వామన్‌గౌడ్, సీడీసీ చైర్మన్ చెన్నకేశవరెడ్డి, మాజీ జడ్పీటీసీ విశ్వేశ్వర్, ప్రశాంత్, కొండారెడ్డి, భీంరెడ్డి, బాలకృష్ణ, బాల్‌నారాయణ, యాదగిరియాదవ్, సంధ్యాశ్రీను, అయ్యన్న, భాస్కర్, మిషేక్, బాబురెడ్డి, రవీందర్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరిన పోల్కెపహాడ్‌కు చెందిన యువకులు

పెబ్బేరులో దుకాణంలో మ్యానిఫెస్టో అందజేస్తున్న మంత్రి కూతురు అమృత

పోల్కెపహాడ్ యువకుల మద్దతు

వనపర్తి, నవంబర్ 5 : గోపాల్‌పేట్ మండలం పోల్కెపహాడ్ గ్రామానికి చెందిన కాంగ్రెస్, బీజేపీకి చెందిన 120 మంది యువకులు మంత్రి నిరంజన్‌రెడ్డి సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా యువకులు మాట్లాడుతూ పదేండ్లుగా నియోజకవర్గంలో మంత్రి చేస్తున్న అభివృద్ధిని చూసి మరోసారి ఆయనకు మద్దతు తెలిపి భారీ మెజార్టీని అందించాలన్న దిశగా గ్రామాల్లోని యువకులందరం కలిసికట్టుగా పార్టీలో చేరేందుకు నిశ్చయించుకొని వచ్చామన్నారు. అనంతరం మంత్రి మాట్లాడుతూ తప్పక మీ అందరి సహకారంతో నియోజకవర్గంలో పెద్దఎత్తున పరిశ్రమలు తీసుకొచ్చి యువతకు ఉపాధి అవకాశాలు కల్పించేందుకు కృషి చేస్తామన్నారు. పార్టీలో చేరిన వారిలో వడ్డెమాన్ రాజు, వెంకటస్వామి, ఎల్లస్వామి, సుజ్జి, ఎండీ మంజూర్, శివ, నరేందర్, యాదగిరి, కురుమూర్తి, చెన్నయ్య, జగదీశ్, రాజేశ్, సిరాజ్, మహమూద్, కార్తీక్, నరేందర్‌గౌడ్‌లున్నారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు గాజుల కో దండం, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు రవి, జెన్‌కో రిటైర్డ్ ఎస్ఈ తిరుపతిరెడ్డి, నాయకులు కోటీశ్వర్‌రెడ్డి, వర్నెరాజు, మునీంద్ర, చంద్రాయుడు, రాములు,నాగయ్య, పులేందర్,బంగారయ్య, మల్లయ్య,నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రి కూతుర్ల ఇంటింటి ప్రచారం

పెబ్బేరు, నవంబర్ 5 : కారు గుర్తుకు ఓటేయాలని, బీఆర్ఎస్‌కు హ్యాట్రిక్ విజయం చేకూర్చాలని కోరుతూ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డి కూతుర్లు అమృత, తేజస్వినిలు ఆదివారం రాత్రి పెబ్బేరులో ప్రచారం నిర్వహించారు. ప్రధానరోడ్డులోని అన్ని వాణిజ్య సంస్థల వద్దకెళ్లి నియోజకవర్గం అభివృద్ధి చెందాలంటే మరోసారి ఎమ్మెల్యేగా నిరంజన్‌రెడ్డిని గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ కరుణశ్రీ, వైస్‌చైర్మన్ కర్రెస్వామి, సింగిల్ విండో అధ్యక్షుడు కోదండరాంరెడ్డి, నాయకులు బుచ్చారెడ్డి, దిలీప్ రెడ్డి పాల్గొన్నారు.

పట్టణంలో జోరుగా ప్రచారం

వనపర్తి, నవంబర్ 13: పట్టణ కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా మొదలుకొని ఫరీద్ మిల్లు చౌరస్తా వరకు బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు గట్టుయాదవ్ ఆధ్వర్యంలో బీఆర్ఎస్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణ ప్రభుత్వం పేదల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను అందిస్తుందని, వనపర్తి నియోజకవర్గ అభివృద్ధి మరింత కొనసాగలాంటే మంత్రి నిరంజన్‌రెడ్డి మద్దతిచ్చి కారు గుర్తుకు ఓటు వేయాలని కోరారు. కార్యక్రమంలో గ్రంథాలయ సంస్థ జిల్లా చైర్మన్ లక్ష్మయ్య, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు రమేశ్‌గౌడ్, బీఆర్ఎస్ నాయకులు పరంజ్యోతి, మీడియా కన్వీనర్లు అశోక్, శ్యామ్, గులాం ఖాదర్‌ఖాన్, కౌన్సిలర్లు కంచె, రవి, బండారు కృష్ణ, రాజకీయ శిక్షణ సభ్యులు వెంకటేశ్, నాయకులు తిరుమల్, రమేశ్, శరవంద, స్టార్ రహీం, ఎల్ఐసీ కృష్ణ, మెకానిక్ శ్రీను, కుమార్, గంధం శాంతి, డ్యానియల్, జోహెబ్, ఖాదర్, లతీఫ్, అస్లాం, ఆరీఫ్, నాగరాజు, యాది, రమేశ్‌నాయక్ తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని భారీ మెజార్టీతో గెలిపించుకుందాం

ఖిల్లాఘణపురం, నవంబర్ 5: అసెంబ్లీ ఎన్నికల్లో వనపర్తి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి వ్యవసాయ శాఖ మంత్రి సింగిరెడ్డి నిరంజన్‌రెడ్డిని భారీ మెజార్టీతో గెలిపించుకుందామని మహిళా నాయకురాళ్లు శ్రీలత, ప్రియాంక పేర్కొన్నారు. ఆదివారం మండలంలోని మామిడిమాడలో జోరుగా ఇంటింటి ప్రచారం చేశారు. ఇంటింటికీ తిరుగుతూ మహిళలకు బొట్టుపెట్టి బీఆర్ఎస్ బలపర్చిన నిరంజన్‌రెడ్డిని మరోసారి ఆశీర్వదించాలని కోరారు. తెలంగాణ పథకాలు, ఎన్నికల మ్యానిఫెస్టోను ప్రజలకు వివరించి ఓటును అభ్యర్థించారు. కార్యక్రమంలో నాయకులు బండ్ల గోపాల్, గోవర్ధన్‌రెడ్డి, రవీందర్ చారి, జనార్దన్, భద్రయ్య, రాములు, రవి, మల్లేశ్, కుర్మయ్య, చంద్రయ్య, గోవర్ధన్, కావలి మహేశ్ తదితరులు పాల్గొన్నారు.



ఇంటికి గేటుకు ఓటు అమ్మబడదు, కొనబడదని ప్రదర్శిస్తున్న ప్లకార్డు

ఓటరు చైతన్యం

వనపర్తి టౌన్, నవంబర్ 5 : ఎన్నికల సమయంలో ఓటర్లు అవగాహనతో ఎంతో చైతన్యంగా ప్రదర్శిస్తుంటారు. ఎన్నికల సమయంలో ఓటర్లను అభ్యర్థులు మద్యం, డబ్బు, ఇతరత్రా వస్తువులతో ప్రలోభాలు పెట్టడం లాంటివి చేస్తుంటారు. ఈ ప్రలోభాలకు లొంగకుండా తమ భావాలను వ్యక్తపరుస్తున్నారు. అందులోభాగంగా వనపర్తి జిల్లా కేంద్రంలోని 27వ వార్డు సాగర్‌కాలనీలో చీర్ల వెంకటస్వామి తన ఇంటి గేటుకు తన ఇంట్లోని ఓట్లు అమ్మడానికి లేదు, ఓటు కొనడానికి లేదు ఈ ఇంటికి ప్రలోభపెట్టేందుకు ఎవరూ రావొద్దంటూ బోర్డును ఏర్పాటు చేసి తన చైతన్యాన్ని చాటుకుంటున్నాడు.

బాధితుడికి పరామర్శ

వనపర్తి, నవంబర్ 5: పెద్దమందడి మండలం జగత్‌పల్లికి చెందిన శ్రీనివాసులు అనారోగ్యతో బాధపడుతున్నాడు. విషయం తెలుసుకున్న నియోజకవర్గ ఎన్నికల సమన్వయకర్త ప్రమోద్‌రెడ్డి ఆదివారం పరామర్శించారు. ఈ సందర్భంగా వనపర్తి జిల్లా దవాఖానలో చికిత్స పొందుతున్న శ్రీనివాసులును పరామర్శించి వారి కుటుంబానికి ధైర్యంగా ఉండాలని అన్నివేళలా తామంత అండగా ఉంటామన్నారు. అనంతరం వార్డులోని రోగులను పరామర్శించి దవాఖానలో వైద్యసేవలు ఎలా అందుతున్నాయని అడిగి తెలుసుకున్నారు. ఆయన వెంట పెద్దమందడి, వనపర్తి పట్టణ నాయకులు ఉన్నారు.

మామిడిమాడలో ఇంటింటి ప్రచారం చేస్తున్న మహిళా నాయకురాళ్లు

జిల్లాకేంద్రంలో ప్రచారం నిర్వహిస్తున్న బీఆర్ఎస్ నాయకులు

వనపర్తి డాక్టర్‌కు జాతీయ అవార్డు

వనపర్తి, నవంబర్ 5 : జిల్లా కేంద్రంలోని జిల్లా ప్రభుత్వ దవాఖానలో సూపరింటెండెంట్‌గా పనిచేస్తున్న డాక్టర్ నరేందర్ కుమార్ పిడ్రియాక్ సర్జన్స్ జాతీయ అవార్డును పొందినట్లు తెలిపారు. ఇండియన్ అసోషియేషన్ ఆఫ్ పిడ్రియాక్ సర్జన్స్ జాతీయ అవార్డును ఔరంగాబాద్‌లో ఆదివారం అందుకున్నట్లు తెలిపారు. చిన్నారులకు అందించిన వైద్యసేవలకుగానూ ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ప్రభుత్వదవాఖానలో కల్పిస్తున్న సదుపాయాలను ప్రస్తావించి నట్లు తెలిపారు. తెలంగాణలో తొలి పిడ్రియాక్ సర్జన్స్ అవార్డు రావడం గౌరవం ఉందన్నారు.

ఔరంగాబాద్‌లో అవార్డు అందుకుంటున్న నరేందర్‌కుమార్

దాశరథి వర్ధంతి

వనపర్తి టౌన్, నవంబర్ 5: ప్రజల గొంతుక, చైతన్య దీపిక దాశరథి కృష్ణమాచార్య వర్ధంతిని ఆదివాం పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఉద్యోగ, ప్రజా సంఘాల నేతలు రాజారాంప్రకాశ్ ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో కవి పండితులు గిరిరాజా చారి, గంధం నాగరాజు, మండ్ల దేవన్ననాయుడు, బాలస్వామి, పరమేశ్వరాచారి, మాదవచారి, సత్యం, వెంకటస్వామి ఉన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PLOT FOR SALE

★ ధమాకా తగ్గింపు ప్రతి ప్లాట్‌పై '1' లక్ష రూపాయలు మరియు 5 గ్రాముల బంగారం ఉచిత బహుమతి. ఇట్టి అవకాశం ఈ నవరాత్రులు మొదలు దీపావళి వరకు మాత్రమే. కొత్త కలెక్టరేట్ దగ్గర, అమిస్తాపూర్, మహబూబ్‌నగర్. త్వరపడండి.
Cont. 7799955358, 7799955357

NT-MBNR

WANTED

★Wanted experienced teacher to teach **Science** subject for classes **VI** and **VII.** English medium background is must. **Universal Central School,** Mettugadda, Mahabubnagar. **9010133022.**

NT-MBNR

WANTED

★రామకృష్ణ గ్రూప్ (TS & AP No. 1) Hyd., VJA. శ్రీమంతుల ఇండ్లలో వృద్ధుల సేవకు ఇంటి/వంట పని, బేబీకేర్ కొరకు వర్కర్లు (M/F) కావలెను. భో+వ+జీతం: 15-21 వేలు. ఏజెంట్లకు కమీషన్: 5,000/-. Ph: 9281452833, 6281208600.

NT-320535

★*హైదరాబాద్* నందు వృద్ధులను *వారి ఇంట్లోనే ఉండి* చూసుకోవడానికి వర్కర్స్ కావలెను. ఉచిత వసతి, భోజనం. జీ: 15-25 వేలు, ఏజెంట్ కమీషన్: 3-5 వేలు, M/F, 20-50 సం॥లు. *హేమ హోమ్ హెల్త్‌కేర్*-7330746999.

NT-320244-All

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్లాటు అమ్మబడును

భగీరథ కాలనీ రోడ్ నెంబర్ 7/B, తూర్పు ఫేసింగ్ కల్గిన 200 గజముల ప్లాటు అమ్మకమునకు కలదు. కాంపౌండ్ వాల్ కట్టి, గేటు పెట్టబడి ఉంది.
* క్లియర్ టైటిల్ * స్పాట్ రిజిస్ట్రేషన్

సంప్రదించాల్సిన ఫోన్ నెం.
6301465612
No brokers please, genuine parties may contact.

PLOT FOR SALE

★కల్వకుర్తి నుండి జెడ్పల్ల హైవే ఫేసింగ్ ఉరుకొండ మండల్ గేట్ దగ్గర DTCP లేఅవుట్‌లో అన్ని డెవలప్‌మెంట్‌లతో ప్లాట్లు కలవు. Ph: 9603444402, 9966087871.

NT-310400

To Book your Classified
4 lines Advt
Rs. 200/-
Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794